# బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



గులాబీ కండువాకప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 15 : ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. పట్టణంలోని ఈదులగూడేనికి చెందిన 20 బుడిగెజంగాల కుటుంబాలు బీఆర్‌ఎస్ 4వ వార్డు ఇన్‌చార్జి బొడ్డు నందకిశోర్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఈదయ్య, జానపాటి సైదులు, కలకుంట్ల తిరుపతి, వీరబాబు, ఎల్లయ్య, ఉస్మాన్‌రాజు, నాగరాజు, వీరయ్య, బోడయ్య, వెంకయ్యతోపాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎలుగుబెల్లి నాగరాజు, చల్లా వెంకన్న, శ్రీను, నరేశ్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అసెంబ్లీ బరిలో 23 మంది

- 10 నామినేషన్ల ఉపసంహరణ

మిర్యాలగూడ, నవంబర్ 13: అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి మొత్తం 45 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. 12 మంది నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. 33 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ప్రకటించారు. బుధవారం పది మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో 23 మంది ఉన్నట్లు ఆర్‌ఓ చెన్నయ్య తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరుగుతున్న తుది జాబితా ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అవినాశ్ చంపావత్, వ్యయ పరిశీలకుడు డీఎం. నింజే పరిశీలించారు.

### 19నుంచి ఎన్నికల వ్యయ పరిశీలన

మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కోసం చేసే ఖర్చులను ఈ నెల 19, 23, 28 తేదీల్లో ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలిస్తారని రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు తమ రోజువారి ఖర్చుల రిజిస్టర్‌ను ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హాజరై వ్యయ పరిశీలకుల చేత పరిశీలన చేయించుకోవాలని సూచించారు. లేని పక్షంలో అభ్యర్థులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**CHANGE OF NAME**

★I, MUHAMMED ZIAUDDIN OWAIS, R/o. H.No. 6-2-905/4/2, Meer Bagh Cly., Nr. Nalgonda Public School, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED ZIAUDDIN OWAIS (New), S/o. Mohammed Kaleemuddin.
NT-320800

**కావలెను**

నల్లగొండ పట్టణంలోని DVKరోడ్డు, HP పెట్రోల్ బంక్ వెనుక గల మా ఇంట్లో 3rd క్లాస్ ఇంగ్లీష్ మీడియం హోమ్ ట్యూషన్ చెప్పడానికి టీచర్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్:7995402903, 9640756381.
NLG-15097

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# పేదల జీవితాల్లో వెలుగు నింపిన సీఎం కేసీఆర్

- గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంపు
- తండాల్లో సాగు, తాగునీటి ఇబ్బందులకు చెల్లుచీటి
- యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగావకాశాలు
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



గోన్యాతండాలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

దామరచర్ల, నవంబర్ 15 : వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని మిర్యాలగూడ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేటతండా, దూద్యాతండా, గోన్యాతండా, బాల్యాతండా, పెద్దతండా, కేజేఆర్ కాలనీ, దంజ్యాతండా, కేతావత్‌తండా, ఎడుగుట్టతండా, నీమ్యాతండా, తూర్పుతండా, బాలాజీనగర్, గణేశ్‌పాడు, తాళ్లవీరప్పగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్య పాలనలో గిరిజన తండాలు, మారుమూల గ్రామాలను పట్టించుకోలేదన్నారు. దాంతో గిరిజనులు, రైతులు, పేదల జీవితాలు దుర్భరంగా మారాయని పేర్కొన్నారు. సరిపోను కరెంట్, సాగు నీరు లేక వ్యవసాయం చేసుకోలేక అవస్థలు పడిన సంగతి మర్చిపోలేమన్నారు. గత పాలకులు చాలీ చాలని కరెంటు అది కూడా రాత్రిపూట ఇవ్వడంతో రైతులు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయన్నారు. రైతులు ప్రమాదాల్లో చనిపోయినా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగు నీరు, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు చేసి పేదలను ఆదుకున్నారన్నారు. తండాల్లో, గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు, లింకు రోడ్లు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు వంటివి నిర్మించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీలో ఉన్నప్పటికీ ఆయకట్టు కింద రైతులు వేసిన పంటలు ఎండిపోకూడదనే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి వానకాలం సాగుకు ఎడమ కాల్వకు నీటిని వదిలి పంటను కాపాడామన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనకు మరో అవకాశం కల్పిస్తే మిగిలిన పనులు పూర్తి చేస్తానన్నారు.

### గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ గిరిజనుల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచారని, ఈ విషయంలో కేంద్రం ఎన్ని కొర్రీలు పెట్టినా గిరిజనులపై ఉన్న అభిమానంతో రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దాంతో విద్యార్థులు, యువతకు లబ్ధి చేకూరుతున్నదని తెలిపారు. ఈ విషయమై గిరిజన యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గత పాలకులు గిరిజనులను ఓటు బ్యాంక్‌గా వాడుకున్నారే తప్ప వారి కోసం ఏమీ చేయలేదన్నారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేసి రాజకీయంగా గిరిజనులకు అవకాశం కల్పించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గురుకులాలను ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారు ఉన్నతస్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు.

### స్థానిక యువతకే ఉద్యోగావకాశాలు

మండలంలో రూ. 30వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్న యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భూములు ఇచ్చిన వారితో పాటు స్థానిక యువతకే ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ ఏర్పాటు వల్ల మండలంలో అన్ని రకాల పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతుందన్నారు. వీర్లపాలెం, ఇర్కిగూడెంలో రెండు పరిశ్రమలు నిర్మాణంలో ఉన్నాయని ఇంకా అనేక పరిశ్రమలు ఏర్పాటుకు పలువురు ముందుకొస్తున్నారని పేర్కొన్నారు. దేశానికే విద్యుత్ అందించే 4వేల మెగావాట్ల పవర్‌ప్లాంట్ దామరచర్ల మండలంలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్లాంట్ ప్రారంభమైతే దామరచర్ల ముఖచిత్రమే మారిపోతుందన్నారు.

### ఎమ్మెల్యేకు గిరిజనుల మద్దతు

మండలంలోని పలు తండాల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నిర్వహించిన ప్రగతి యాత్రకు గిరిజనుల నుంచి అపూర్వ స్పందన లభించింది. మహిళలు ఎదురేగి ఎమ్మెల్యేకు మంగళహారతులతో స్వాగతం పలికారు. సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. అధిక సంఖ్యలో గిరిజనులు ఎమ్మెల్యే వెంట ప్రచారంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ డి. నారాయణరెడ్డి, జడ్పీటీసీ ఆంగోతు లలితాహతీరాం, ఏఎంసీ వైస్ చైర్మన్ కె. వీరకోటిరెడ్డి, ఎంపీటీసీలు వీరూనాయక్, ఆర్.సైదులు, సర్పంచులు బాల సుజాత, శాంతి, శారద, యమున, రవీందర్, సైది, నాయకులు ప్రకాశ్, కిషన్‌నాయక్, బాల సత్యనారాయణ, బాల శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.



కేజేఆర్‌కాలనీలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

## ఎమ్మెల్యే భాస్కర్‌రావు గెలుపుతోనే అభివృద్ధి

వేములపల్లి, నవంబర్ 15 : మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సల్కునూరు సర్పంచ్ అంకెపాక రాజు కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు గెలుపొందాలని కోరుతూ బుధవారం గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గడ్డం రాములమ్మ, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం కృష్ణ, ఉపసర్పంచ్ బారి సైదులు, నాయకులు పాల్గొన్నారు.



సల్కునూరులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే భాస్కర్‌రావు




కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 15 : ప్రత్యర్థులు బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేసేందుకు యత్నిస్తున్నారని, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ అడవిదేవులపల్లి మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మనలో చీలిక తీసుకొచ్చి లబ్ధి పొందేందుకు యత్నిస్తారన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి, ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధి పొందిన వారిని గుర్తించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, పార్టీ మండలాధ్యక్షుడు కూరాకుల చినరామయ్య, వైస్ ఎంపీపీ మల్లీశ్వరీగోపినాథ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, నాయకులు సూర్యానాయయక్, పాతులోతు బాలాజీనాయక్, చందు, రాంకోటి, సక్రు, సోమ, కొండలు, సింగన్న, రాజలింగం, శ్రీను పాల్గొన్నారు.